

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,23 డిశంబర్ 2025

8 పేజీలు


## అన్నవరం 'వ్రత' దోపిడీపై

# 'సూర్య' అస్త్రం




ప్రభుత్వ పెద్దల స్పందనకు కృతజ్ఞతలు

**కుంభకోణాన్ని బట్టబయలు చేసిన కథనం..**
**ప్రభుత్వం సంచలన నిర్ణయం!**

- భక్తుల నమ్మకంతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదు : ఈఓ వేండ్ర త్రినాధరావు హెచ్చరిక
- ఆరుగురు పురోహితుల సస్పెన్షన్..
- ప్రధాన నిందితుడు మల్లాది గురుమూర్తిపై క్రిమినల్ కేసుకు రంగం సిద్ధం




సూర్యలో వచ్చిన కథనాలకు వెంటనే స్పందించి
చర్యలు చేపట్టిన ప్రభుత్వ యంత్రాంగానికి కృతజ్ఞతలు

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

రత్నగిరి సత్యదేవుని సాక్షిగా అన్నవరం కొండపై సాగుతున్న అరాచకాలను, సామాన్య భక్తుల జేబులకు కత్తెర వేస్తున్న వ్రత పురోహితుల బాగోతాన్ని "సూర్య" జాతీయ తెలుగు దినపత్రిక వెలుగులోకి తెచ్చింది. పాలకొల్లు వేదికగా జరిగిన సామూహిక ఉచిత 3000 కలశాల వ్రతాల బహిరంగ వేదిక పైనుంచి .. 'నవగ్రహ శాంతి' పేరుతో భక్తులను భయభ్రాంతులకు గురిచేసి, అందినకాడికి దండుకుంటున్న దోపిడీ పర్వాన్ని సూర్య బ్యూరోప్రతినిధి కొమ్మనసతీష్ సవివరంగా వెలుగులోకి తీసుకొచ్చేలా కథను అందించారు. ఈకథనం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించడమే కాకుండా, నేరుగా ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి వెళ్ళింది.

**రంగంలోకి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు.. తక్షణ చర్యలు!**

సూర్య పత్రికలో వచ్చిన కథనాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో భక్తులను పీడించడంపై సీఎంఓ ప్రధాన కార్యదర్శి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక గ్రూపులో సూర్య కథనాన్ని పోస్ట్ చేసి,బాధ్యులపై తక్షణ చర్యలు

- తరువాయి 2లో..

## ప్రజా సంక్షేమం కోసం

# కృషి చేద్దాం

- మంగళగిరిలో జరిగిన పదవి
- బాధ్యత కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పిలుపు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** పేద ప్రజలకు అధికారం కల్పించడమే రాజకీయమని విశ్వసించి పార్టీ స్థాపించిన జనసేనాని పవన్ కళ్యాణ్ క్లిష్టమైన శాఖలను నిర్వహిస్తూ ప్రజానీకానికి మేలు చేస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌హాల్‌లో నామినేటెడ్, పార్టీ పదవుల్లో ఉన్నవారితో జనసేన పార్టీ నిర్వహిస్తున్న పదవి - బాధ్యత కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ పార్టీగొప్పతనం,లక్ష్యాలు ఆకలింపు చేసుకొని ప్రతి ఒక్కరూ విధిగా తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు మంచి చేయడం

- తరువాయి 2లో..

## ప్రజా సమస్యల పరిష్కారానికి కాకినాడలో

# విస్తృత స్థాయి ప్రజాదర్బార్

- 200 మందికి పైగా అర్జీదారుల నుంచి పిర్యాదుల స్వీకరించిన సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో ప్రజా పిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. సోమవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్)లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్

- తరువాయి 2లో..

# ప్రజారోగ్యమే ధ్యేయం..అభివృద్ధికి ప్రాణం





## మంత్రి వాసంశెట్టి సుభాష్

- రూ.1.54 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- రామచంద్రపురం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి

**రామచంద్రపురం/కె.గంగవరం,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం, కె.గంగవరం మండలాల్లో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి, మొత్తం రూ.1.54 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

**సమీపంలోనే నాణ్యమైన వైద్యం!**

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి ముంగిటే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని మంత్రిసుభాష్ తెలిపారు. రామచంద్ర పురం నియోజకవర్గ పరిధిలో అన్నయ్యపేట, గంగవరం, ఎర్ర పోతవరం గ్రామాలలో ఒక్కో కేంద్రానికి రూ.36 లక్షల చొప్పున కేటాయించి, భవన నిర్మాణ పనులకు సోమవారం మంత్రి సుభాష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రాల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందుబాటులోకి వస్తాయని, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం చేరువవుతుందన ఆశాభావం వ్యక్తం చేశారు.

**రైతు సంక్షేమం-మౌలికవసతులకల్పన:** వైద్యంతో పాటు వ్యవసాయానికి, రవాణా సౌకర్యాలకు మంత్రి సమాన ప్రాధాన్యతనిచ్చారు.

**రైతు సేవా కేంద్రం :** కె.గంగవరం మండలం కూళ్ల గ్రామంలో రూ.28.80లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించి, రైతులకు అందుబాటులోకి తెచ్చారు.

- తరువాయి 2లో..

# కెనాల్ రోడ్‌కు మోక్షం



-మరమ్మత్తు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి,మేజర్‌న్యూస్ :** కెనాల్ రోడ్‌ను తలుచుకుంటే వాహనదారులు హడలెత్తిపోతున్నారు. అందులోనూ అనపర్తి నియోజకవర్గ పరిధి అనపర్తి నుండి బిక్కవోలు వరకు కెనాల్ రోడ్ చాలా అధ్వాన స్థితిలో ఉంది. ఆ రోడ్లో ప్రయాణం చేయాలంటే నరకానికి టిక్కట్టు తీసుకున్నట్లే అని ప్రయాణికులు భావించి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేసేవారు.ఈకెనాల్ రోడ్లో రోడ్డు అద్వాన స్థితి వల్ల అనేక ప్రమాదాలు కూడా సంభవించాయి. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా ఇన్ని రాజకీయ పార్టీలు మారిన రోడ్డు దుస్థితి మాత్రం మారడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. అయితే కెనాల్ రోడ్డు అభివృద్ధి చేయాలని ప్రజలకు అసౌకర్యం లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేసిన కృషి ఫలించింది. రోడ్డు దుస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రోడ్లు భవనాల శాఖ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి రోడ్డు మరమ్మతులు నిమిత్తం 7.10 కోట్ల రూపాయలు మంజూరు పొంది సోమవారం రోడ్డు మరామత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ నిరాజమండ్రి - కాకినాడ కెనాల్ రోడ్ లో భాగమైన అనపర్తి నియోజకవర్గ పరిధిలో బిక్కవోలు నుండి అనపర్తి వరకు అద్వాన స్థితిలో ఉన్న రోడ్డు అభివృద్ధి చేయడం కోసం రూ 4.50 కోట్లు ఒక గ్రాంటు, రూ 2.60 కోట్లు మరొకటి మొత్తంగా రూ 7.10 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కెనాల్ రోడ్డు అనపర్తి, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల ప్రజానీకం అటు రాజమండ్రి ఇటు కాకినాడ ప్రయాణాలు సాగించవలసిన పరిస్థితుల్లో గడిచిన 15 సంవత్సరాలుగా ఈరోజు దుర్భరంగా మారిందని, 2014-19 కాలంలో ఈ రోడ్డు అభివృద్ధి నిమిత్తం కాంట్రాక్ట్ తీసుకున్న ట్రాన్స్టాయ్ కంపెనీ అలసత్వం కారణంగాను, ఆ తర్వాత వచ్చిన వైయస్సార్సీపి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించడంతో కనీసం మరమ్మత్తులకు కూడా నోచుకోని పరిస్థితికి ఈ రహదారి వచ్చిందని అన్నారు. పి పి పి మోడల్ లో ఈ రహదారిని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనను సిద్ధం చేయడం జరిగిందనీ, అందుకోసం 650 కోట్ల రూపాయలు అవసరం అని గుర్తించడం జరిగిందని, అవన్నీ కార్యరూపం దాల్చే వరకు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూసేందుకుగాను ఇక్కడ ఈ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. సంక్రాంతి నాటికి ఈ పనులు పూర్తయి ప్రయాణికుల కష్టాలు తీరతాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఆనాటి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కెనాల్ రోడ్డు ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఈ కెనాల్ రోడ్డుని బ్లాక్ లిస్టులో పెట్టారనీ చెప్పడం జరిగేదని, మరి రోడ్డుని బ్లాక్ లిస్టులో పెట్టి ఉంటే ఇప్పుడు నిధులు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడు కోట్ల రూపాయలను ఈ రోడ్డు నిమిత్తం మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందని, ఇప్పుడు మరలా మరొక 7కోట్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తుందని అస్తవ్యస్తంగా తయారైన రహదారులను అభివృద్ధి పరిచి యధాతథ స్థితికి వాటిని తీసుకువచ్చే కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం, అనపర్తిమండలం,అనపర్తిటౌన్ కూటమినాయకు లు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే ధ్యేయం..అభివృద్ధికి ప్రాణం

మొదటిపేజి తరువాయి

**సీసీ రోడ్డు :** అదే గ్రామంలో రూ.18 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి, ప్రజల రవాణా కష్టాలను తీర్చారు. "కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకుఅత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం."

**- వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి.**

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

ఒకే రోజు కోటిన్నర రూపాయలకు పైగా నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంపై నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రి సుభాష్ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎంపీపీ పంపన నాగమణి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 20 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నుండి గోకవరం పోవు పోలవరం కాలువ సమీపంలో సోమవారం 20 లీటర్ల సారాతో వ్యక్తిని అరెస్టు చేసినట్లు జగ్గంపేట ఎస్సై రఘునందన్ రావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ఎక్కడ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు ఉండకూడదని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. దానిలో భాగంగా తమ సిబ్బందితో మండలంలో విస్తృతంగా పర్యటించి జగ్గంపేట నుండి గోకవరం పోవు రోడ్డులో పోలవరం కెనాల్ సమీపంలో తోట మణి స్వామిని 20 లీటర్ల సారాతో, ఒక మోటార్ సైకిల్ తో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. మణి స్వామి పై 10 పాత కేసులు ఉన్నాయని ఆయన తెలిపారు. పెద్దాపురం కోర్టులో హాజరు పరచగా ఇతనికి జనవరి 5 వరకు రిమాండ్ విధించినట్లు ఆయన చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రఘునందన్ రావు చెప్పారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కాకినాడలో విస్తృత స్థాయి ప్రజాదర్బార్

మొదటిపేజి తరువాయి

నుండి 41వ డివిజన్ వరకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే సమక్షంలో కమిషనర్‌కు తెలియజేశారు. మొత్తం 200 మందికి పైగా అర్జీదారులు పట్టాల కోసం, పెన్షన్లు, డ్రైనేజీ శానిటేషన్ వంటి పలు సమస్యలపై తమ పిర్యాదులు సమర్పించగా, ప్రతి సమస్యపై సంబంధిత శాఖాధికారులతో తక్షణమే సమీక్ష నిర్వహించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలనిఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు చేరువగా ఉండే పరిపాలన విధానమే నిజమైన పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ప్రజా పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించడంలో ఇలాంటి ప్రజాదర్బార్ కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. సమస్యల పరిష్కారం కేవలంకాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.అలాగే మంగళ వారం ఉదయం రేచర్లపేటలో 4,5,6,7,8 డివిజన్లకు సంబంధించి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం మధ్యాహ్నం ఏఎంజి స్కూల్‌లో 9వ డివిజన్ నుంచి 13వ డివిజన్లకు సంబంధించిన ప్రజాదర్బార్ కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతాయుత పరిపాలనకు ఈ కార్యక్రమాలు దిశానిర్దేశం చేస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, ఎస్ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డీసీపీ కృష్ణారావు, టీపీఆర్‌వో శైలజ, ఈఈ కనకరావు, ఏసీపీ శ్రీధర్, విద్యుత్ శాఖ ఈఈ, హౌసింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం 'వ్రత' దోపిడీపై 'సూర్య' అస్త్రం

మొదటిపేజి తరువాయి

తీసుకోవాలని ఆదేశించడంతో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. మొత్తం వ్యవస్థ ప్రక్షాళనకు ఆదేశాలు జారీ అయ్యాయని తెలుస్తోంది..

ఈఓ మెరుపు నిర్ణయం: ఆరుగురు పురోహితులపై వేటు

ప్రభుత్వ ఆదేశాలతో అన్నవరం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వేంద్ర త్రినాథరావు ప్రాథమిక విచారణ చేపట్టారు. భక్తులను మోసగించి, అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో ఆరుగురు వ్రత పురోహితులను విధుల్లో నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించిన దేవస్థానం ఉద్యోగి బి.ఎస్.ఎన్.రాజుకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

సస్పెన్షన్‌కు గురైన పురోహితులు:

- మల్లాది గురుమూర్తి (గతంలోనూ పలుమార్లు సస్పెన్షన్ అయిన చరిత్ర కలిగిన వ్యక్తి)
- ప్రయాగ ఆంజనేయులు
- మంథా శ్రీరామమూర్తి
- తొయ్యేటి హరనాథ సుబ్రహ్మణ్యం
- మొక్కరాల సతీష్
- పాలంకి సోమేశ్వరరావు

అవినీతి తిమింగలం మల్లాడి గురుమూర్తిపై ఉక్కుపాదం!

సత్యదేవుని ప్రతిష్టకు భంగం కలిగించేలా భక్తుల నుంచి నిలువు దోపిడీకి పాల్పడి లక్షలాది రూపాయలు వసూలు చేసిన అక్రమాల్లో కీలక సూత్రధారిగా భావిస్తున్న మల్లాడి గురుమూర్తిపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించనుందని.. పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తూ అనేకసార్లు సస్పెండ్‌కు గురైన ఇతనిపై ఈసారి క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు, దేవస్థాన సేవల నుండి శాశ్వతంగా తొలగించే దిశగా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకునేలా రంగం సిద్ధమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది. భక్తుల విశ్వాసాన్ని వ్యాపారంగా మార్చుకున్న ఇలాంటి వ్యక్తులకు ఆలయ పరిసరాల్లో చోటు ఉండకూడదని భక్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

'సూర్య' పత్రికకు భక్తుల నీరాజనాలు

సామాన్యుడి గొంతుకగా మారి, దేవస్థానంలో జరుగుతున్న అన్యాయాన్ని నిర్భయంగా ప్రశ్నించిన "సూర్య" పత్రికకు, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మన సతీష్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. "దేవుడి సన్నిధిలో జరుగుతున్న అరాచకాన్ని సాక్ష్యాధారాలతో బయటపెట్టి, ప్రభుత్వం స్పందించేలా చేసిన సూర్య పత్రికా విలువలు అభినందనీయం" అని భక్తులు కొనియాడుతున్నారు.

దేవాలయాల పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వం చూపిన చొరవ, అధికారుల కఠిన నిర్ణయాలు సామాన్య భక్తులలో వ్యవస్థపై నమ్మకాన్ని పెంచాయి. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్నవరం పురోహితులకు సర్వీస్ రిజిస్టర్ ఓపెన్ చేసి క్రమశిక్షణా చర్యలు నమోదు చేసి, దానాలు పేరుతో దోపిడీ చేసి పలుమార్లు సస్పెండ్‌కు గురైన వారిని శాశ్వతంగా విధులు నుండి తొలగించడం లేదా ఒక గ్రేడ్ కిందకి తగ్గించడం చేయడం లాంటి కఠినమైన నిర్ణయాలు వీరి నుండే అమలు చేయాలని భక్తులు కోరుతున్నారు.

## ప్రజా సంక్షేమం కోసం కృషి చేద్దాం

మొదటిపేజి తరువాయి

కోసం పదవులు వచ్చాయన్న విషయం గుర్తించాలన్నారు. పదవి అలంకార ప్రాయం కాకూడదని హితవు పలికారు. ప్రతిఒక్కరూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదర్శ విధానాలకు లోబడి పని చేయాలని సూచించారు.మాట్లాడే ప్రతి మాట ప్రజాసంక్షేమం కోసమై ఉండాలన్నారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కోసం పనిచేయాలన్నారు.

తాను జనసేనాని పవన్‌కళ్యాణ్ వల్లే ఎమ్మెల్యేను, మంత్రిని అయ్యానని తెలిపారు.సమయోచిత నిర్ణయాలను తీసుకొని రాష్ట్రంలో కూటమి ఏర్పాటుకు, ప్రభుత్వం ఏర్పడడానికి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కారణమయ్యారని తెలిపారు. తాను ఎంచుకున్న కీలక శాఖల ద్వారా పెను మార్పులు సృష్టిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అండగా నిలుద్దామని, అందరం జనసేనాని మార్గంలో నడుద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ లక్ష్యాలపై, ప్రజా సంక్షేమం కోసం ఏ విధంగా పనిచేయాలన్న అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ ప్రమాణం చేయిస్తారని అందరూ తదనుగుణంగా కర్తవ్యాన్ని పాటించాలని సూచించారు. కూటమి ధర్మాన్ని పాటిద్దామని తనదైన శైలిలో దిశా నిర్దేశం చేసారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సుషుమ్న క్రియ యోగ కార్యక్రమం






కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ & పి.జి కళాశాల (ఎ) లో సుషుమ్న క్రియా యోగా ఆవశ్యకత మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డా॥ శృతకీర్తి మాట్లాడుతూ బాహ్యాముఖంగా మన మెదడును ఆలోచింపచేయకుండా అంతర్ముఖంగా ఆలోచింపచేసేది మెడిటేషన్ అని అన్నారు. ఎడిహెచ్‌డి అనే వ్యాధితో విద్యార్థినులు ఇబ్బందిపడు తున్నారని, ప్రస్తుతం చాలా ఎక్కువగా నిర్ధారించబడుతుందని తెలిపారు. స్టేట్ ఆఫ్ మైండ్స్ 5రకాలు. ఏకాగ్ర స్టేట్ ఆఫ్ మైండ్ వున్నవాళ్ళు దృష్టిని సారించి సైంటిస్టులుగా వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. సుషుమ్న క్రియా యోగా మెడిటేషన్ వలన కాన్షియస్ మైండ్‌ను, మన మనస్సును మనం కంట్రోల్ చేయగలమని చెప్పారు. విద్యార్థినులకు ధ్యాన ముద్రలను, ధ్యాన సాధనను పరిచయం చేసారు యోగముద్ర, మకార,14 సార్లు శ్వాసనిఛ్వాసలు, ధ్యాన సాధనను విద్యార్థులకు అలవరిచారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ధ్యానం రోజువారి దినచర్యలో ఒక భాగంగా అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. పరీక్షలలో చదివిన అంశాలను మర్చిపోకుండా అంతర్ముఖంలో గుర్తుకు ఉండేలా చేస్తుందని అన్నారు. విద్యార్థులు అనేక కారణాల వలన డిప్రషన్‌కు గురవుతున్నారని ధ్యానం, యోగా వలన డిప్రషన్ నుంచి బయటపడవచ్చని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమని, యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంటే, ధ్యానం మానసిక ఆరోగ్యాన్ని చేకురుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళావతి, కో–ఆర్డినేటర్, విజయవాడ, ఎన్.వి.ఎల్.శేఖర్, రైల్వేరిటైర్డ్ ఎంప్లాయి. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖదేవి, వాలంటీర్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# తండ్రిని కోల్పోయిన ఇద్దరు ఆడపిల్లలను దత్తత తీసుకున్న మంత్రి సుభాష్



**– రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి, వారి భవిష్యత్తుకు భరోసా**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ఉట్రుమిల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన పితాని ధనుశ్రీ, భార్గవి సుధల కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా నిలిచారు. తండ్రిని కోల్పోయిన ఇద్దరు ఆడపిల్లల్ని చూసి చలించిపోయారు. తక్షణం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి, ఇద్దరినీ దత్తత తీసుకొని వారి బాధ్యతలు పట్ల అండగా ఉంటానని గ్రామస్తులకు అభయం ఇచ్చారు. ఇటీవల పిల్లలు తండ్రి పితాని రాధాకృష్ణ అకస్మాత్తుగా మరణించాడు. అయన మరణంతో ఈఇద్దరు అమ్మాయిల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. ఈవిషయాన్ని స్థానికులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురాగా దత్తత తీసుకుని, పిల్లల పూర్తి బాధ్యత తనదని గ్రామస్తులకు మాట ఇచ్చారు.తండ్రి పెద్ద కార్యానికి కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ మానవత్వం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పీజీఆర్‌ఎస్‌కు 556 అర్జీలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీల అధిక ప్రాధాన్యతనిస్తూ సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లా స్థాయి కార్యక్రమం జరిగింది. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్ఓ జె.వెంకటరరావు, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ.త్రినాథ్ తదితర అధికారుల హాజరై కాకినాడ చుట్టుపక్కల ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జేసీ అపూర్వ భరత్.. అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, అన్నదాత సుఖీభవ పథకం వంటి అంశాలపై మొత్తం 556 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలకు తగిన పరిష్కారం చూపాలన్నారు. ఆయా శాఖలో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, తప్పనిసరిగా నిర్ణీత గడువులోగ పరిష్కరించాలని జేసీ అధికారులను ఆదేశించారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు,తమ యొక్క అర్జీలను మీకోసం.ఎపి.జివోవి.ఇన్. వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జేసీ అపూర్వ భరత్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ కార్యాలయంలో నియోజకవర్గ

**విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ చైర్మన్ ఛాంబర్ ప్రారంభం**




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ (సివిఎపి) యూనిట్‌కు సంబంధించి, సోమవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో పి4చైర్మన్ ఛాంబర్‌ను ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సమర్థవంతంగా గుర్తించి, వేగవంతమైన పరిష్కారానికి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడమే లక్ష్యంగా సివిఎపి యూనిట్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ యూనిట్‌కు ప్రత్యేక అధికారిగా అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ వ్యవహరిస్తుండగా, నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సివిఎపి టీమ్ సభ్యులు వడ్డి సూర్య కుమారి, బండారు జ్యోతి సుష్మ, పాలికా దేవిక, నంబారు సాయి పూజ, మహమ్మద్ షబీనా ఉన్నారని, అలాగే యంగ్ ప్రొఫెషనల్ మేచినేని దివ్య రాణి వ్యవహరిస్తున్నారన్నారు. నూతనంగా ప్రారంభమైన చైర్మన్ ఛాంబర్ ద్వారా నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా ఫిర్యాదులు, యాక్షన్ ప్లాన్ యూనిట్ మరింత సమర్థవంతంగా పర్యవేక్షించనున్నట్లు ఎమ్మెల్యే వనమాడి తెలిపారు.ఈకార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ, అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్ఈ పి.వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, డిసిపి కృష్ణారావు, టిపిఆర్ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి ఆపన్నహస్తంగా సీఎం రిలీఫ్ ఫండ్

**– యువనాయకులు బండారు సంజీవ్**

**– మొత్తం 30మందికి రూ.37,73,948ల విలువైన చెక్కుల పంపిణీ**





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా చేయూతనందిస్తుందని యువనాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన రాష్ట్ర బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారితో కల్సి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారో గ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

సీఎం సహాయనిధి కోసం ఎవరికి ఎటువంటి సహకారం కావల్సి ఉన్నా ఎమ్మెల్యే కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన ముగ్గురికి రూ.10,4,411లు; రావులపాలెం మండలానికి చెందిన 6గురికి రూ.12,16,836లు; కొత్తపేట మండలానికి చెందిన 9మందికి రూ.8,01,308లు; ఆలమూరు మండలానికి చెందిన 8 మందికి రూ.4,01,393లు; 4 ఎల్వోసీలకు రూ.12,50,000లు, మొత్తం రూ.37,73,948ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే సంప్రదించండి. సెల్ : 9032209779

# గ్రీవెన్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి





**– ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గత వారంలో పిజిఆర్ఎస్ (గ్రీవెన్స్) కు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి, వారి అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో గతంలో వచ్చిన గ్రీవెన్స్ దరఖాస్తులు పరిష్కరించే విధంగా ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ సాహిత్, ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ గత వారంలో వచ్చిన వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ఒక్కొక్క శాఖకు ఎన్ని దరఖాస్తులు వచ్చినది పరిష్కరించింది, లేనిది ఆయన ఆరా తీశారు. పరిష్కారం కాని దరఖాస్తులు ఎందుకు పరిష్కారం కాలేదో తెలియజేయాలన్నారు. ఏజెన్సీ లో నిర్మించిన గోకులం షెడ్లకు కరెంటు సౌకర్యం ఏర్పాటు చేసింది, లేనిది, అదేవిధంగా ఏర్పాటు చేయని ఎడల వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అన్ని ఏజెన్సీ మండలాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీజీఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించింది, లేనిది ఆయన అడిగి తెలుసుకున్నారు.

ఐటిడిఏ గ్రీవెన్స్ లో సమస్యలపై వినతులు..సోమవారం రంపచోడవరం ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ సాహిత్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏపీఓ జనరల్ డి .ఎన్.వి.రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ వారం వివిధ సమస్యలపై సుమారు 71 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం మండలంలో గతంలో కట్టిన భూపతిపాలెం ప్రాజెక్ట్ ముంపు బాధితులు 104 కుటుంబాలకు అత్యోదయ అన్న యోజన రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఎంపీటీసీ తుర్రం వెంకటేశ్వరరావు దొర, కారం బాపన్నదొర, కుంజం బాపన్న దొర దరఖాస్తు సమర్పించారు. గంగవరం నుండి ఎండపల్లి గ్రామం వరకు నాలుగు కిలోమీటర్లు, బర్రె మామిడి నుండి మర్రిపాలెం గ్రామ వరకు నాలుగు కిలోమీటర్లకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, రోలుపల్లి అబ్బాయిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం కాకవాడ నుండి వెట్టిచిలకలు,చేలక వీధి, దబ్బవలస గ్రామాలకు సంబంధించిన రోడ్డుకు మధ్యలో 4 కల్వట్లు మంజూరు కాగా 3 కల్వట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా బూసిచెట్టు కాల్వకు సంబంధించిన మెయిన్ కల్వర్టు వేయలేదని వెంటనే మెయిన్ కల్వర్ట్ ను ఏర్పాటు చెయ్యాలని సోడి బాపన్న దొర, కుర్ల వెంకటరెడ్డి, కోండ్ల పండు రెడ్డి దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలం డీఎన్ పాలెం గ్రామం నుండి పాము గండి గ్రామం వరకు సుమారు 6 కిలోమీటర్లకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కోసు లచ్చన్నదొర దరఖాస్తు సమర్పించారు.గంగవరం మండలం లక్కోండ పంచాయతీలోని గత 30 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటున్న భూములకు 14 మందికి అడవి హక్కుల చట్టం ద్వారా పట్టాలు మంజూరు చేయాలని యాట్ల సరస్వతి, పండ సోమాలమ్మ, జర్తా సూర్య కుమారి దరఖాస్తు సమర్పించారు.

గంగవరం నుండి పాలెం గ్రామం మీదుగా లక్కొండ గ్రామం వరకు నాలుగు కిలోమీటర్లకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా పాలెం గ్రామంలో మధ్యలో ఆగిపోయిన అంగన్వాడీ కేంద్రం భవన పనులు పూర్తి చేయించాలని పండ సోమలమ్మ, జర్తా సూర్య కుమారి దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వర రావు, డిఎల్డిఓ కె.కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివా సరావు, సుబ్బయ్య, ఎడీఏలు సావిత్రి, రామ్మోహన్, పిహెచ్ఓ దేవదానం, జిసిసి డిఎం జయశ్రీ, పిఏఓ ఎల్.రాంబాబు, తహసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, సిడిపివోలు క్రాంతి కుమారి, లక్ష్మి, కె.ఉమా, శాంతి కుమారి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, పి.వెంకటరమణ, శివ మల్లికార్జునరావు, డాక్టర్లు డేవిడ్, శ్వేత, వెలుగు ఏపిడి దేగలయ్య, ఉపాధి హామీ పథకం ఏపీడి శ్రీనివాస్ విశ్వనాథ్, డిప్యూటీ తహసిల్దార్లు స్వామి, రవీంద్రబాబు, త్రిమూర్తులు, జిలానీ, శ్రీధర్, సబ్ రిజిస్టర్ ఉపేంద్ర, ఉపాధి హామీ పథకం ఏపీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 133వ జయంతి వేడుకలు జరిగాయి. ప్రార్థన గీతం మరియు జ్యోతి ప్రజ్వలంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫిక్స్డ్ పాయింట్ థియరీలో నిష్ణాతులైన డాక్టర్ ఆకెళ్ళ శ్రీరామమూర్తి, కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆర్యభట్ట, రామానుజన్ వంటి ప్రముఖులు గణిత శాస్త్ర చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటారని అన్నారు. అన్ని శాస్త్రాలు గణితశాస్త్రంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యార్థులు తమ జీవితాలలో ఉన్నత లక్ష్యాలు సాధించడానికి గణిత శాస్త్రం పై పట్టు సాధించాలని అన్నారు. డాక్టర్ ఆకెళ్ళ శ్రీరామ మూర్తి మాట్లాడుతూ విద్యార్థి యువత గణిత శాస్త్ర పరిశోధకులుగా, నూతన ఆవిష్కరణల దిశగా పయనించాలని, గణితశాస్త్రంపై పట్టు సాధించినట్లయితే ప్రస్తుత పోటీ పరీక్షలలో సులభంగా విజయం సాధించగలరని అన్నారు.గణితశాస్త్రంలో అధ్యయనం చేయడం వలన అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీస్తాయని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగానడిపిన అధ్యాపకులకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గణిత శాస్త్ర విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల భీమవరం ప్రిన్సిపాల్ ఎ అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, డీన్ సంతోష్ భాష్యం, గణిత శాస్త్ర విభాగాధిపతి యు.మల్లికార్జునరావు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పిజిఆర్ఎస్‌కు మూడు అర్జీలు



పెద్దాపురం,మేజర్‌న్యూస్: సోమవారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి మూడు అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పిజిఆర్ఎస్) పట్టణ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్ఐ గంగాధర రామారావు, సుబ్రహ్మణ్యం, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

## - ఎటిఓ ఎ.కాళీకృష్ణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ ఫించన్‌దారులు వార్షిక జీవన ప్రమాణ ధృవీకరణ పత్రాలు ప్రతీ ఏడాది జనవరి 1 నుండి ఫిబ్రవరి నెలాఖరులోగా సమర్పి ంచాలని, పెద్దాపురం సబ్ ట్రెజరీ అధికారి ఎ.కాళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఫించనుదారులు తమ వార్షిక జీవన ప్రమాణ ధృవీకరణ పత్రాన్ని జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో గాని, ఫించనర్ల వ్యక్తిగత సి.ఎఫ్.ఎం.ఎస్. లాగిన్ ద్వారా గాని, లేదా ఖజానా కార్యాలయంలో గాని సమర్పించవచ్చునన్నారు. ఇందుకు పెన్షనర్లు ఆధార్, మొబైల్ నెంబర్ (ఓటిపి కొరకు), పిపిఓ నెంబరు, బ్యాంక్ అకౌంటు నెంబర్లు సరి చూసుకోవలసి ఉంటుందన్నారు. పెద్దాపురం సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఫించనుదారులకు కార్యాలయం క్రింద భాగంలో కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున ఫించనుదారులు తమ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పింవచ్చునన్నారు.

## శేషారావును మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డు వెంకటరమణ చౌదరి



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన రూడా చైర్మన్ మరియు రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి డిసెంబర్ 22వ తేదీ సోమవారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావుని వేలివెన్నులోని వారి నివాసానికి విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరికి నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి బూరుగుపల్లి శేషారావు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన బొడ్డు వెంకటరమణ చౌదరిని స్థానిక తెదేపా నాయకులతో కలిసి బూరుగుపల్లి శేషారావు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాలకు చెందిన తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమ్మకానికి నిలువుటద్దం.. కార్యకర్తలకు కొండంత అండ!

- అధినేతల నమ్మకంతో కాకినాడ జిల్లా సారథిగా రెండోసారి 'జ్యోతుల నవీన్' విజయయాత్ర
- రత్నగిరి సాక్షిగా... నవీన్ విజయసంకల్పం
- కాకినాడ కోటలో పసుపు జెండా రెపరెపలు
- ఇదే ఉత్సాహంతో స్థానిక సంస్థల్లో క్లీన్ స్వీప్
- యనమల రామకృష్ణుడికి మర్యాదపూర్వక సత్కారం
- హేమహేమీ ఎమ్మెల్యేలను కలిసి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యంకై...



తండ్రి జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో నవీన్ ముందడుగు



అన్నవరం సత్యదేవుని సన్నిధిలో జ్యోతుల నవీన్. అశేషంగా వచ్చిన టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు









**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** నాయకత్వం అంటే కేవలం పదవికాదు..అదొక బాధ్యత అని నిరూపించారు జ్యోతుల నవీన్ కుమార్. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ఆయన, సోమవారం అన్నవరం సత్యదేవుని సాక్షిగా తన కృతజ్ఞతా పర్యటనను ఒక విజయగీతంలాప్రారంభించారు.కార్యకర్తలకేకలు,అభిమానుల కోలాహలం మధ్య సాగినఈ పర్యటన జిల్లా రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**అధినేత నమ్మకం..** నవీన్ సంకల్పం "కష్టకాలంలో పార్టీ జెండా పట్టుకుని పోరాడిన సైనికుడికి దక్కిన గౌరవం ఇది." తనపై నమ్మకం ఉంచి రెండోసారి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేతనారాలోకేష్‌లకు నవీన్‌కుమార్‌తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కేవలం నాయకుడిగానే కాకుండా, ప్రతి కార్యకర్తకు ఒక సోదరుడిగా అండగా ఉంటానని ఆయన ఇచ్చిన హామీ శ్రేణుల్లో భరోసా నింపింది.

**ఆధ్యాత్మికతతో ఆరంభం..** ఐక్యతతో ముందడుగు ఆయన ఆదర్శతండ్రి జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ఆశీస్సులు తీసుకున్న అనంతరం, రత్నగిరి సత్యదేవుని దర్శించుకున్నారు. అక్కడ నుండి ప్రారంభమైన భారీ కార్ల ర్యాలీ ఒక ప్రభంజనంలా సాగింది.

**ప్రముఖ నేతల కలయిక - సమన్వయానికి వేదిక :** ఈ పర్యటనలో భాగంగా జిల్లాలోని హేమాహేమీలను కలుస్తూ, అందరినీ కలుపుపోయే తత్వాన్ని చాటుకున్నారు.యనమల రామకృష్ణుడు పొలిట్‌బ్యూరో సభ్యులను కలిసి మర్యాదపూర్వక సత్కారం అందించారు.

**ప్రజాప్రతినిధుల పలకరింపు:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి కొండబాబు వంటి హేమాహేమీలను కలిసి, జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కోరారు.

- ముఖ్య నేతలు పిల్లి సత్యనారాయణ మూర్తి, గుణ్ణం చంద్రమౌళి లను కలిసి పార్టీ బలోపేతంపై చర్చించారు.

**లక్ష్యం: స్థానిక సంస్థల్లో క్లీన్ స్వీప్!**

"కార్యకర్తలే పార్టీకి ప్రాణవాయువు" అని ప్రకటించిన నవీన్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేస్తూ, జిల్లాలో తిరుగులేని శక్తిగా టీడీపీని నిలబెడతానని ధీమా వ్యక్తం చేశారు. జ్యోతుల నవీన్ నాయకత్వంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించడం ఖాయమని ఈ పర్యటన స్పష్టం చేస్తోంది.

## వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



**- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వినియోగదారుల హక్కులను కాపాడటంతో పాటు వినియోగదారులు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి రూపొందించిన, వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కోరారు. సోమవారం కాకినాడ పీ.ఆర్. ప్రభుత్వా డిగ్రీ కళాశాలలో జిల్లా పౌరసరఫరాల శాఖ, పాఠశాల విద్యా, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్మన్ వసంత కుమార్, నెంబర్ సూచి, డీఈవో పి.రమేష్ ఇతర శాఖల అధికారులతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కమర్షియల్ టాక్స్, హైయర్ ఎడ్యుకేషన్, ఫుడ్ కంట్రోల్, సెట్రాజ్, లీగల్ మెట్రాలజీ, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య సభ్యులు హాజరైన ఈ సమావేశంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు జేసీ, ఇతర అధికారుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెమొంటోలు అందజేశారు. తొలుత పౌరసరఫరాలు, తునికలు కొలతలు, ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను జేసీ అపూర్వ భరత్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ..1986లో వినియోగదారుల రక్షణ చట్టం అమల్లోకి వచ్చిందని అప్పటి నుంచి భారతదేశంలో ప్రతి ఏటా డిసెంబర్ 24న వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయని, ఈ వ్యాధి సంఖ్య రానున్న రోజుల్లో మరింత గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. దీనికి ప్రధాన కారణం మనం రోజు తినే ఆహారం ఇతర తినుబండారాలేనని ఆయన అన్నారు. నాణ్యతలేని, కల్తీ చేసిన ఆహార పదార్థాలను తినడం ద్వారా ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. నాణ్యతలేని, కల్తీ చేసిన పదార్థాలను అరికట్టేలా ప్రతి ఒక్కరూ జాతీయ వినియోగదారుల హక్కులు, రక్షణపై రూపొందించిన చట్టాలను అవగాహన పెంపొందించేందుకోవాలని జేసీ తెలిపారు. జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్మన్ వసంత కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే వినియో గదారుల హక్కులు చట్టంపై విస్తృత అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రోజువారి గృహపుకరణాలు, నిత్యావసర సరుకులు కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు, కల్తీ చేసిన పదార్థాలను నిశితంగా పరిశించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఈ నెల 18 నుంచి వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా పౌరసరఫరాధికారి ఆర్.ఎస్.ఎస్.సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాల విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించడం జరిగిందని, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో గెలిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా తూనికలు, కొలతలు శాఖ డిప్యూటీ కంట్రోలర్ జనార్దన్ రావు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీఏడీ నందాజీ, ఎఫ్ఎస్ఓ సుబ్బారావు, సెట్రాజ్ సీఈవో కే.వీ.ఎస్.కాశీ విశ్వేశ్వరరావు, ఇతర శాఖల అధికారులు, వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రతినిధి బి.శివమూర్తి, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పాఠశాల కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో ఘనంగా త్యాగరాజ పంచరత్న సేవ

**- 600 మంది కళాకారులతో స్వరార్చన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంగీత సామ్రాట్ త్యాగరాజ స్వామి వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 28వ తేదీన కాకినాడలోని ఆనందభారతి గ్రౌండ్స్‌లో భారీ ఎత్తున 'త్యాగరాజ పంచరత్న సేవ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సరస్వతి గాన సభ ప్రతినిధులు ప్రకటించారు. కాకినాడ సూర్య మందిరంలో జరిగిన సరస్వతి గానసభ సర్వసభ్య సమావేశంలో ఈ కార్యక్రమ ఏర్పాట్లపై సోమవారం సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సభ గౌరవ అధ్యక్షురాలు పెద్దాడ సూర్యకుమారి, అధ్యక్షులు డాక్టర్ ముల్లపూడి నాగేశ్వరరావు, కార్యదర్శి పేపకాయల రామకృష్ణ వివరాలను వెల్లడించారు.ఈ నెల 28న సాయంత్రం 5 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే త్యాగరాజస్వామి వైశిష్ట్యంపై ఆధ్యాత్మిక ప్రసంగం ప్రధాన ఆకర్షణ. రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసే సుమారు 600 మంది సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు ఏకధాటిగా త్యాగరాజ పంచరత్న కీర్తనలను ఆలపిస్తారు.

ఈ కార్యక్రమంలో జీవితకాల ప్రెసిడెంట్ కొమిరెడ్డి శ్రీరామ నర్సింగరావు, కార్యవర్గ సభ్యులు లక్కరాజు సత్యనారాయణ, మురళి, వీరభద్రారెడ్డి, వెచ్చ ఆనంద్, సీతాపతి రావు, రిలయన్స్ సుబ్రహ్మణ్యం, చావలి సూర్యకుమారి, శర్మ, గోపు కాశీ విశ్వనాథ్, సత్యనారాయణ, చోడే అనిల్, బాదం జయరాం తదితరులు పాల్గొన్నారు. సంగీత అభిమానులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ అద్భుత స్వరార్చనను తిలకించాలని నిర్వాహకులు కోరారు.

# బాల్యవివాహాలు చట్ట విరుద్ధం

– బాల్యవివాహ రహిత తూర్పుగోదావరి జిల్లాను సాధిద్దాం



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తూర్పుగోదావరి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాల శాటిలైట్, నామవారం రాజమహేంద్రవరం రూరల్ మండలం నందు విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో టికనకవల్లి ఎసిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం–2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా చేస్తే అది బాల్య వివాహం అవుతుందని, ఈ యొక్క బాల్య వివాహానికి ఎవరైతే సహకరిస్తారో, ప్రయత్నిస్తారో, చేస్తారో వారిపై బాల్య వివాహ నిషేధ చట్టం – 2006 ప్రకారం రెండూ సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా లేదా రెండూ విధించడం జరుగుతుందని తెలియజేసారు. విద్యార్థులు ఎవరైనా బాల్య వివాహన్ని ఎదురకోవాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు తల్లిదండ్రులకు కూడా ఖచ్చితంగా చెప్పాలి బాల్యవివాహం వద్దని అలాగే మంచిగా చదువుకుని అభివృద్ధి చెందుతూ, వ్యక్తిగత భద్రత కూడా చాలా అవసరమని తల్లితండ్రులు మరియు గురువులు చెప్పిన మాట వింటూ అభివృద్ధి చెందాలని అలాగే మంచి స్పర్శ మరియి చెడు స్పర్శ గురించి అవగాహన కలిగి ఉండాలి, ఎవరి స్పర్శ తగిలితే చాలా సంతోషంగా, చాలా ఆనందంగా, చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుందో ఆది మంచి స్పర్శ అని ఇది కేవలం తల్లిదండ్రులు ద్వారా మాత్రమే కలుగుతుందని చెప్పారు, చెడు స్పర్శ అనేది ఎవరు మనల్ని ముట్టుకుంటే చాలా చికాగుగా అనిపిస్తుందో, ఎవరు ముట్టుకుంటే ఇబ్బందిగా ఉంటామో, ఎవరు ముట్టుకుంటే అసహ్యంగా అనిపిస్తుందో అది చెడు స్పర్శ అని చెప్పారు, బాలల యొక్క శరీర రహస్య భాగాలను ఎవరు కూడా ముట్టుకోడానికి వీలులేదు, ఎవరైనా ముట్టుకోడానికి ప్రయత్నిస్తే ఖచ్చితంగా డోంట్ టచ్ అని చెప్పాలని తెలియజేసారు, మీయొక్క ఉజ్వల భవిష్యత్తు బంగారు బాట వెయ్యాలి, జీవితంలో ఎప్పుడు తల ఎత్తుకునేలా జీవించాలి అటువంటి ఉన్నత శిఖరాలకు అందరూ ఎదగాలని చెప్పడం జరిగింది. అలాగే జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రొటెక్షన్ ఆఫీసర్ జి క్రాంతిలాల్ మాట్లాడుతూ బాలల హక్కులు అయినటువంటి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కులను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది, బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన వ్యతిరేక చట్టం –2012 గురించిన విషయాలు వివరించడం జరిగింది, కాబట్టి ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు తెలిసిన, బాలలపై వేధింపులు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ –1098, పోలీస్–100 మరియి 112 అనే నెంబర్లకు కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అలాగే వ్యక్తిగత భద్రత, సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అలాగే బాలికలు ఒంటరిగా ఉండకూడదు అలాగే ఒంటరిగా ఎక్కడికి వెళ్ళకూడదని అలా వెళ్తే వేధింపులకు గురయ్యే అవకాశం ఉందని, అలాగే మద్యం సేవించినవారికి దూరంగా ఉండాలి, సొంత తండ్రి మద్యం సేవించి వచ్చిన తండ్రికి కూడా దూరంగా ఉండాలని ఎందుకంటే తండ్రి మంచివాడే కానీ మద్యం మంచిది కాదని తెలియజేసారు. అలాగే వస్త్రాధారణ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు, తల్లిదండ్రులు చెప్పినమాట వింటూ, గురువులను గౌరవిస్తూ అభివృద్ధి చెందాలని తెలియజేసారు. బాలలకు వ్యక్తిగత చాలా అవసరమని అపరిచిత వ్యక్తులు మనకి నచ్చేవిధంగా మాట్లాడుతూ దగ్గరయ్యి మనల్ని ఇబ్బందులకు గురించేస్తారని, కనీస వివాహ వయస్సు వచ్చేవరకు ఎవరుకూడా వివాహం చేసుకోకూడదాని ఆలా చేయడం వలన మాత శిశు మరణాలు ఎక్కువగా జరుగుతాయాని కాబట్టి, బాల్యవివాహం చేయదానికి ప్రయత్నిస్తే ఖచ్చితంగా ఖండించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఎస్ కె జి బేగం మాట్లాడుతూ విద్యార్థులందరు మంచిగా చదువుకుని అభివృద్ధి చెందాలని తెలియజేసారు, బాల్య వివాహ నిషేధ చట్టం–2006 మరియు పోక్సో చట్టం–2012 వంటి చట్టలపై అవగాహన కలిగి ఉండి బాలలు భద్రత్తగా ఉండాలని, ఎవరైనా వేధింపులకు గురించేసినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. బాలలు తమ హక్కులను వినియోగించుకుంటూ ముందుకు సాగాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎస్ ఏ పి ఎల్ వి ఎమ్ వసంతరావు, ప్రధానోపాధ్యాయులు జేబిఎస్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల నుండే భావి భారత శాస్త్ర వేత్తలుగా ఎదగాలి

– కెఎస్.జవహర్



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె. ఎస్ స్ జవహర్ అన్నారు. స్థానిక శ్రీ సత్య సాయి గురుకులం లో తూర్పుగోదావరి జిల్లా విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనకు వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి జవహర్ మాట్లాడుతూ.. అగ్రికల్చరల్ సస్టైనబులిటీ అంశంలో ప్రదర్శనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ రంగంలో పురుగు మందులు అధికంగా వాడనవసరం లేని ఆర్గానిక్ పంటలరకాలు రావాలని ఆయన ఆకాంక్షించారు. నేడు మనం తింటున్న అనేక ఆహార పంటలు రసాయనాల వాడకంతో కలుషితమై,రకరకాల వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన విద్యా శాఖామంత్రి లోకేష్ ఆలోచనకు అనుగుణంగా చెత్త నుండి సంపదపై దృష్టి పెట్టాలని ఇళ్లలోనే కంపోస్ట్ ఎరువు తయారు చేసుకునే విధంగా విద్యార్థులు ఆలోచించాలన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలరని, పరిశుభ్రత, క్రమశిక్షణతోనే తోనే ఆరోగ్యంమెరుగ్గా ఉంటుందని అన్నారు. విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఎదగాలని, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని విద్యార్థికి అలవాటు చేయాలనే సంకల్పంతోనే "ముస్తాబు" కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల లోనూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు తిలకించి సూచనలు చేశారు.నిజిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు సైన్స్ ఫెయిర్ పతాకాన్నిఆవిష్కరించారు.

డిఈవో మాట్లాడుతూ జిల్లా లోని వివిధ యాజమాన్యాల పాఠశాలల నుండి 230 ప్రాజెక్టు లు వచ్చాయన్నారు. రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు 11 ప్రాజెక్టులు ఎంపిక అవుతాయన్నారు. విద్యార్థులు అందరికీ టిఫిన్, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీ సత్య సాయి గురుకులం కరెస్పాండెంట్ శ్యామ సుందర్, ప్రిన్సిపల్ గురయ్య ఎస్ సి కమిషన్ చైర్మన్ జవహర్ ని ఘనంగా సన్మానించి జ్ఞాపిక బహుకరించారు. సమగ్ర శిక్ష ఎ ఎమ్ వో డి. గౌరీ శంకర రావు రచించిన సైన్స్ ఫెయిర్ గీతం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, కొవ్వూరు డివిజన్ డివైఈవో బి. దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ ఆఫీసర్ జివిఎన్ఎస్ నెహ్రూ, రాజమహేంద్రవరం రూరల్ ఎంఈఓ ఏ దుర్గా తులసీదాస్, డీసీఈబి సెక్రటరీ దేవా అనిత, సీఎంఓ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర సహ కార్యదర్శి కోలా సత్యనారాయణ, మంగిన రామారావు, టి రామానుజం, రమణ రావు, ఎస్ ఎల్ వి రమేష్, కమిటీ సభ్యులు వైవి రామారావు, టీ చక్రధర్, ఎస్ రవికుమార్, ఎ.మల్లేశ్వరరావు, జాన్సన్ మునీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రంగనీడి గంగాధర్‌ను పరామర్శించిన ఎంపీ పురందరేశ్వరి



**పెరవలి, మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు రంగినీడి గంగాధర్ కుమారుడు ఇటీవల మరణించిన సంగతి తెలుసుకొని రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పూరందరేశ్వరి డిసెంబర్ 22వ తేదీ సోమవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి వచ్చి కుమారుడు మరణంతో శోకసముద్రంలో ఉన్న రంగనీడి గంగాధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రంగా వెంకటేశ్వరరావు, రాష్ట్ర కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు సింహాద్రి వీర వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరిమి రాధాకృష్ణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మల దత్తు, బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు రేలంగి శ్రీదేవి, బిజెపి జిల్లా అధ్యక్షుడు ఫీక్కి నాగేంద్ర, బిజెపి మండల అధ్యక్షుడు బల్ల లీలా కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కర్రీ చిన్న, ఉపాధ్యక్షుడు అనపర్తి శ్రీ రామచంద్రమూర్తి, జిల్లా కార్యదర్శి బూరుగుపల్లి శివరామకృష్ణ, ఉండ్రాజవరం నిడదవోలు మండల అధ్యక్షుడు బాలాజీ, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## భావవరం గ్రామంలో హిందూ సమ్మేళనం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** భావవరం గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగి సిద్ధరామయ్య, విశిష్ట అతిథిగా భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు, ముఖ్య వర్తగా డాక్టర్ తిరుపతిరావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా గడప లోపల కులం, గడప దాటితే హిందువులం అనే నినాదంతో ఈ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని సనాతన ధర్మం, గోసంరక్షణ, హిందూ సంస్కృతి సంప్రదాయం కాపాడటమే లక్ష్యంగా హిందువులందరూ పనిచేయాలని ప్రతి ఒక్కరూ భగవద్గీత, ఇతిహాసాలను చదవాలని పాలచర్ల నాగేంద్ర చౌదరి పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులందరికీ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకన్న నిత్యాన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి సోమవారం అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, ఆరిపాక కు చెందిన రావడ రవికుమార్, అనురాధ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.53,786లు విరాళంగా సమర్పించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం

**– జనవరి 8 నుండి 10 వరకు విజయవాడ పున్నమి ఘాట్, భవానీ ఐల్యాండ్‌లో నిర్వహణ– ప్రవేశం ఉచితం**

**పెరవలి, మేజర్ న్యూస్ :** తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా కూటమి ప్రభుత్వం విజయవాడ వేదికగా జనవరి 8 నుండి 10 వరకు ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం పేరిట వినూత్న సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయం 4వ బ్లాక్‌లోని పబ్లిసిటీ సెల్ విభాగంలో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, టీమ్‌వర్క్ ఆర్ట్స్ కంపెనీ ప్రొడ్యూసర్ శ్యామ్ తో కలిసి ఆవకాయ్ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవంపై పలు అంశాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో 2026 జనవరి 8 నుండి 10 వరకు మూడు రోజుల పాటు విజయవాడలోని కృష్ణా నది ఒడ్డున ఉన్న పున్నమి ఘాట్ , భవాని ఐలాండ్‌లలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. రాష్ట్రంలోని సుసంపన్నమైన కథా సంప్రదాయాలు, సినిమా, సాహిత్యం, ప్రదర్శన కళలను ఘనంగా చాటాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దార్శనికతలో భాగంగా ఈ ఉత్సవం రూపుదిద్దుకుందన్నారు. కేవలం ఇండోర్ హాల్స్‌కే పరిమితం కాకుండా, బహిరంగ ప్రదేశాల్లో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం దీని ప్రత్యేకతగా మంత్రి పేర్కొన్నారు. తెలుగు కథలు, సినిమాలకు జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని, అమరావతి–విజయవాడ ప్రాంతాన్ని ఒక సమకాలీన సాంస్కృతిక రాజధానిగా మార్చడమే ఈ పండుగ లక్ష్యమని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈఉత్సవంఆంధ్రప్రదేశ్ వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమేకాకుండా,స్థానిక కళాకారులకు, కళాభిమానులకు ఒకగొప్ప వేదికగా నిలుస్తుందన్నారు.సినిమా,సాహిత్యం, సంగీతం ,నాటకరంగం,సాంస్కృతిక చర్చలను ఒకే బహిరంగ వేదికపైకి తెచ్చి ఆంధ్రప్రదేశ్‌ను సాంస్కృతిక మార్పిడికి, కళాత్మక భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా అమరావతి ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశం ఉచితం అన్నారు.

**–పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఆవకాయ్ మంచి వేదిక :**




మంత్రి కందుల దుర్గేష్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగం, ప్రజా సంబంధాలను మెరుగుపరచడంలో సంస్కృతిని ఒక బలమైన పిల్లర్‌గా మార్చాలనే ప్రభుత్వ దార్శనికతకు 'ఆవకాయ' ప్రతిరూపమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సినిమా, సాహిత్యం, సంగీతం మరియు కళా ప్రదర్శనలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా, మన కళా సంప్రదాయాల లోతును చాటిచెబుతూనే సమకాలీన సృజనాత్మకతను తాము గౌరవిస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ ఒక గొప్ప సాంస్కృతిక గమ్యస్థానంగా ఎదగడానికి, అలాగే రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఈ ఉత్సవం ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధునాతన, ప్రాచీన కళలను ప్రపంచానికి తెలియచెప్తామన్నారు. అమరావతిని సాహితీ, కళా రాజధానిగా తయారు చేసే క్రమంలో ఈ కార్యక్రమం తొలిమెట్టుగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి పాత్రికేయులను ఆహ్వానించారు. పాత్రికేయులు తమ పాత్రికేయ వృత్తి పరిణామ క్రమాన్ని కార్యక్రమంలో తెలియజేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో కళలను నిర్లక్ష్యం చేశారని, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కళా, సాంస్కృతిక రంగాలకు పునరుజ్జీవం కల్పించిందని అన్నారు. నేటి తరానికి కళలపై మక్కువ కల్పించాలని, భవిష్యత్ తరాలకు సాహితీ ప్రక్రియలను తెలపాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.

# దివ్యాంగునికి మంత్రి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** అనారోగ్యం, అంగవైకల్యంతో బాధపడుతున్న తోట వెంకటేష్ అనే దివ్యాంగునికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసి ఆపన్న హస్తం అందించారు. వివరాల్లోకి వెళితే ద్రాక్షారామంకు చెందిన తోట వెంకటేష్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు. దానికి తోడు అంగవైకల్యం.. తనకు సహాయం అందించాలని సోమవారం అన్నయ్యపేటలో జరిగిన కార్యక్రమానికి హాజరైన మంత్రి సుభాష్‌ను కలిసి ఆర్థిక సహాయం అందించాలని కోరగా, ఆర్ధిక సహాయం అందించి, వికలాంగుల పింఛను మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ దయాగుణానికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.



# రోడ్లు, డ్రైనేజీలపై అక్రమ వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు





**– ఇంచార్జ్ కమిషనర్ ఎం.వి.వి. సత్యనారాయణ**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రహదారులు, డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కాకినాడ నగరంలోని సినిమా రోడ్‌లో మంత్రిప్రగడ వారిసత్రంవద్ద డ్రైనేజీపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తుల వద్దకు ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు చేయడం తగదని, కేటాయించిన షాపులలోనే వ్యాపారాలు నిర్వహించాలని వ్యాపారస్తులకు సూచించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అక్రమాలను వెంటనే తొలగింపజేశారు. అలాగే డ్రైనేజీపై ఉన్న అన్ని ఆక్రమ ణలను తొలగించాలని సంబ ంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సంత చెరువు ప్రాంతం, పండ్ల మార్కెట్ పరిసరాల్లో రోడ్డుపై ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారినీ రోడ్డు మార్జిన్‌ను ఆక్రమించుకుని వ్యాపారం చేయడం సరికాదని, మార్జిన్‌కు బయటే వ్యాపారాలు నిర్వహించాలని వ్యాపారస్తులకు స్పష్టంగా సూచించారు. ఈ సందర్భంగా సంత చెరువు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కూడా ఇంచార్జ్ కమిషనర్ సందర్శించారు. అక్రమంగా వ్యాపారాలు జరుగుతున్నట్లు గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే వాటిని తొలగించాలని సంబంధిత వ్యాపారస్తులకు, అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, ఈఈ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీనివాస్ రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల అర్పించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇన్చార్జ్ ఆర్ఐ నరేష్, ప్రిన్సిపాల్ జగదీష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణితం ద్వారా భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన శ్రీనివాస్ రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవటం మన దేశానికి ఎంతో గర్వకారణం అని, చిన్నవయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభ కనబరిచి కఠినమైన గణిత సమస్యలను సులభతరమైన రీతిలో ఎలా నేర్చుకోవాలో తెలియపరచిన గొప్ప మహనీయులు శ్రీనివాస రామానుజన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేత శ్రీనివాస్ రామానుజన్ తెలియజేసిన గణిత సంబంధిత ప్రాజెక్టుల ప్రదర్శన అత్యంత ఆకర్షణీయముగా నిలిచింది. ఈ కార్యక్రమములో అకడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇన్చార్జ్ వై.ఎస్.ఎన్.మూర్తి, ఏవో రాజు, ప్రైమరీ ఇన్చార్జి కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి, గణిత ఉపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖండవల్లి పంచాయతీ ఉద్యోగి మహబూబ్ అలీ మృతి



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి పంచాయితీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మహబూబాలీ ( 59 ) డిసెంబర్ 22వ తేదీ సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఈయనకు భార్య పెళ్లి కానీ ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఖండవల్లి సర్పంచ్ పులిదిండి నాగరాజు, వైస్ సర్పంచ్ అతికాల కృష్ణమ్మ, సెక్రెటరీ చక్రవర్తి, పంచాయతీ సిబ్బంది, పలువురు నెంబర్లు, నాయకులు, ఆయనకు సంతాపం తెలిపారు.

# పిసా అధికారాలపై సభ్యులకు అవగాహన



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అడ్డతీగల మండలంలో ఎన్నిక కాబడిన పిసా వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీలకు పీసా ప్రాంతాల పరిపాలనని మరింత ప్రతిభావంతంగా నిర్వహించడానికి అలాగే పిసా సభ్యుల యొక్క అధికారమును అమలుచేయుటకు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు అడ్డతీగల ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు. పీసా గ్రామ సభలు నిర్మాణం ప్రాధాన్యత పెసా గ్రామ సభలు బలోపేతం ని పీసా ప్రాంతంలో చిన్న తరహా అటవీ సంపద వాటి పై పీసాకు గల అధికారాలు, అటవీ హక్కుల చట్టం 2006 ఎఫ్ ఆర్ఎ 2006 పీసా ప్రాంతంలో చిన్న తరహా ఖనిజాలు వాటి పై పీసా కు గల అధికారాలు పీసా ప్రాంతాల్లో మాదక ద్రవ్యాలు వినియోగం మరియు అమ్మకాల పై నిషేధం అమలు పీసా ఏరియాల్లో వివిధ రకాల భూములు, అధికారాల పరిధి షెడ్యూల్ ప్రాంతాల్లో భూమి అన్యాక్రాంత వివరణ సంప్రదాయ పద్ధతులలో వివాదాలు పరిష్కారం రుణాల పై నియంత్రణ వంటి అంశాలపై మాస్టర్ ఆఫ్ ట్రైనీ ల ద్వారా పీసా వైస్ ప్రెసిడెంట్‌లకు కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని అడ్డతీగల ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు.

# వసూలైన రూ.15 లక్షలు ఏవి?..

## సస్పెన్షన్ సరే..రికవరీ ఎప్పుడు?
## అన్నవరం పురోహితుల 'పాలకొల్లు' దోపిడీపై భక్తుల నిలదీత!



**ఉమ్మడి గోదావరి జిల్లాలో సూర్య బ్యూరో**

అన్నవరం సత్యదేవుని సాక్షిగా, భక్తి ముసుగులో భక్తులను నిలువు దోపిడీ చేసిన వ్రత పురోహితుల ఉదంతం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. పాలకొల్లులో జరిగిన సామూహిక వ్రతాల్లో 3,000 మంది భక్తుల నుంచి 'దానాల' పేరుతో వసూలు చేసిన సుమారు రూ. 15 లక్షల నగదు ఇప్పుడు ఎక్కడుంది? సస్పెన్షన్‌తో సరిపెట్టి చేతులు దులుపుకుంటుందా? లేక ఆ అక్రమ సొమ్మును వెలికితీస్తుందా? అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.

**భయం పుట్టించి..జేబులు నింపుకొని!**

అన్నవరం వ్రత పురోహితుడు కథకుడు మల్లాడి గురుమూర్తి ఆదివారం పాలకొల్లు లో జరిగిన సామూహిక వ్రతాల బహిరంగ వేదికపై మైకు పట్టుకుని, "ఈ వ్రత ఫలితం దక్కాలంటే నవగ్రహాల శాంతికి దానాలు చేయాల్సిందే" అని భక్తులను మానసికంగా భయపెట్టడం ద్వారా ఒక్కొక్కరి నుంచి రూ. 501 వసూలు చేశారు.

**లెక్క తేలాలి:** 3,000 మంది పుణ్య దంపతుల నుంచి సేకరించిన ఈ భారీ మొత్తం ఎవరి జేబుల్లోకి వెళ్లింది?

**దాచిన నిధి ఎక్కడ?:** ఈ ఆరుగురు పురోహితులు వసూలు చేసిన డబ్బును ఎక్కడ దాచారు? వారి వ్యక్తిగత ఖాతాలను తనిఖీ చేశారా?

కేవలం సస్పెన్షన్ శిక్షా? అది సరిపోదు!

ప్రభుత్వ ఆదాయం పొందుతూ, సర్వీస్ రూల్స్ ఉల్లంఘించి లంచాల రూపంలో దానాలు వసూలు చేయడం అక్షరాలా నేరం.

**రికవరీ ప్రక్రియ ఎక్కడ?:**సూర్య పత్రిక కథనంపై స్పందించిన ప్రభుత్వ పెద్దలు పురోహితులను సస్పెండ్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామమే. కానీ భక్తుల నుంచి దోచుకున్న రూ. 15 లక్షలను రికవరీ చేసే విషయంలో కార్యనిర్వాహణ అధికారి త్రినాధరావు ఎందుకు మౌనం వహిస్తున్నారు?

**అవినీతి నిరోధక చట్టం:** ఇది కేవలం శాఖాపరమైన క్రమశిక్షణారాహిత్యం కాదు, ఇది భారీ స్థాయిలో జరిగిన 'భక్తి మోసం'. వీరిపై బి.ఎన్.ఎస్ యాక్ట్ ఐపీసీ 420 భక్తులను చీటింగ్ మరియు అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి, వారి ఆస్తుల నుంచి ఈ సొమ్మును రికవరీ చేయాలని భక్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

భక్తుల డిమాండ్: భక్తుల నమ్మకాన్ని కాపాడండి!

భవిష్యత్తులో ఇటువంటి 'బరితెగింపు' చర్యలు పునరావృతం కాకూడదంటే ఈ క్రింది చర్యలు తీసుకోవాలి:

జప్తు చేయాలి: వసూలు చేసిన రూ. 15 లక్షలను వెంటనే జప్తు చేసి, ఆ మొత్తాన్ని అన్నవరం దేవస్థాన ధర్మనిధికి మళ్లించాలి.

**కఠిన చట్టాలు:**భక్తులను భయపెట్టి డబ్బులు గుంజడం నేరమని స్పష్టం చేస్తూ దేవాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలి.

**ప్రాసిక్యూషన్:**సస్పెండ్ అయిన ఆరుగురు పురోహితులను విచారించి, వారు ఇంతకుముందు ఎక్కడెక్కడ ఇలాంటి వసూళ్లకు పాల్పడ్డారో.. వారికున్న క్రిమినల్ నేపథ్యంపై లోతైన విచారణ జరిపించాలి. సూర్య ముగింపు: దైవ కార్యం పేరుతో దగా చేసిన వారిని కేవలం ఇంటికి పంపితే సరిపోదు.. వారు దోచుకున్న ప్రతి రూపాయిని వెనక్కి తెప్పించి, కటకటాల వెనక్కి నెట్టినప్పుడే భక్తుల మనోభావాలు గౌరవించబడతాయి. పాలకొల్లు బాధితులకు న్యాయం జరగాలంటే.. అక్రమార్కుల జేబుల్లో ఉన్న రూ. 15 లక్షల లెక్క తేల్చాల్సిందే..

# యుటిఎఫ్ కీలక పదవులకు పెరవలి ఉపాధ్యాయులు ఎంపిక





**పెరవలి, మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ కీలక పదవులకు పెరవలి మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. తాళ్ళపూడి మండలం బల్లిపాడు గ్రామంలో జరిగిన యూటీయఫ్ తూర్పు గోదావరి జిల్లా నూతన కౌన్సిల్ సమావేశంలో పెరవలి మండలానికి చెందిన ఉపాధ్యాయులు విప్పర్తి వెంకట రమణ జిల్లా గౌరవ అధ్యక్షుడు గాను, పి.వెంకట రాముడు రాష్ట్ర కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా వి.వెంకట రమణ మాట్లాడుతూ యూటీయఫ్ నియమ నిబంధనలకు కట్టుబడి, విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వీరిని యూటీయఫ్ పెరవలి మండల అధ్యక్షుడు పి.నరేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి డి.వి.యస్ ఆర్.తారా కృష్ణ మరియు యమ్.వి.యస్. ఆర్ రాజేష్, యమ్.శేఖర్ రాజు, కె.మహేశ్వర రావు, వి రాధిక, టి.సి.హెచ్. సుమమ్, ఎ.విజయ, ఇ.గణపతి. వి శ్రీనివాస రెడ్డి, యన్.విశ్వేశ్వర రావు, వి.యన్.వి సత్యనారాయణ పి.విజయ కుమార్ తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం వేడుకలు






**తుని/అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం కె.ఓ.మల్లవరం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యను అందిస్తూ చుట్టూ ప్రక్కల గ్రామాల విద్యార్థులలో చైతన్యం తెస్తూ సేవలందించిన శ్శాంతినికేతన్ స్కూల్లో సోమవారం జాతీయ గణిత దినోత్సవం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుట జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి స్కూల్ కరస్పాండెంట్ చిటికల శ్రీనివాసరావు మరియు ప్రిన్సిపాల్ స్వర్ణజ్యోతి పూలమాలను అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ చిటికెల శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ప్రతి మనిషి జీవితంలోను గణితం యొక్క ప్రాధాన్యత ఎంతగా సంతరించుకుందో తెలుపుతూ రామానుజన్ భారత గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గణిత శాస్త్రానికి సంబంధించి వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం గణిత శాస్త్ర గణిత శాస్త్ర ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అధ్యాపకులు ప్రసంగిస్తూ రామానుజన్ జీవిత చరిత్రను, ఆయన గణిత శాస్త్రానికి అందించిన సేవలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించి రామానుజన్ జీవిత చరిత్రను విద్యార్థినీవిద్యార్థులకు తెలియజేశారు. హెచ్ఎం వై.గోవిందరావు, ప్రిన్సిపాల్ సువర్ణ జ్యోతి, అకాడమిక్ మానిటరింగ్ అడ్వైజర్స్ రవికాంత్, సంజయ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 అర్జీలు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పోల్స్‌కు అడ్వర్టైజ్‌మెంట్ ఫ్లెక్సీలు ఉండకూడదు - కమీషనర్



పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ : పెద్దా పురం పురపాలక సంఘ పరిధిలో సోమవారం మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి పట్టణంలో గల ఫ్లెక్సీలు, ప్రింటింగ్ చేసే యజమానులు మరియు యూనియన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఫ్లెక్సీలు అంటించరాదని, అలాగే తగిలించరాదని, ముఖ్యంగా ముఖ్య కూడళ్లైన గుర్రాల సెంటర్, అంబేద్కర్ విగ్రహం సెంటర్‌ల వద్ద బ్యానర్లు, ఫ్లెక్సీలు ఉంచరాదని, ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఏఇ పి.వి.సుధాకర్, పట్టణంలో ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్ యజమానులు పాల్గొన్నారు.

## బొమ్మూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గ్రైండర్, మిక్సీ వితరణ

**-సామాజిక బాధ్యతతో విద్యార్థుల సంక్షేమానికి తోడ్పాటు మన బాధ్యత-హౌసింగ్ పీడీ నాతి బుజ్జి**



రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : సామాజిక బాధ్యతలో భాగంగా గిరిజన విద్యార్థుల సంక్షేమానికి సహకరించడం ప్రతి ప్రభుత్వ అధికారి కర్తవ్యమని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి పేర్కొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి, రూ.12,000 విలువ చేసే గ్రైండర్ మరియు మిక్సీని సోమవారం ఆమె విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించిన హౌసింగ్ పిడి నాతి బుజ్జి ముస్తాబు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. పరిశుభ్రత ఉంటే ఆరోగ్యం ఉంటుందని, ఆరోగ్యం ఉంటే ఆయుష్షు పెరుగుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పరీక్షల సమయంలో వచ్చే ఒత్తిడిని అధిగమించాల్సిన అవసరాన్ని వివరించారు.

సమయాన్ని వృథా చేయకుండా, ప్రతిరోజూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడంతో పాటు పునశ్చరణ చేసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రైండర్ మరియు మిక్సీ వితరణ చేసినందుకు గాను విద్యార్థినులు, పాఠశాల యాజమాన్యం, జిల్లా అధికారి జ్యోతి తదితరులు హౌసింగ్ పీడీ నాతి బుజ్జిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ విద్యాధికారి కె.ఎన్. జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య - వసతిలో లోపాల పరిష్కారానికి కృషి



-రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ బుజ్జి రెడ్డి

**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ వసతి గృహాలలో అక్కడక్కడ పరిష్కారం కాని చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో చర్చించి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ బొజ్జి రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన అడ్డతీగలలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలలో ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. ముందుగా అడ్డతీగల లోని బాలికల ఆశ్రమ పాఠశాలలో పర్యటించి అక్కడ విద్యార్థులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో మరుగుదొడ్లకు సరైన తలుపులు లేక అలాగే మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలో లేకపోవడంతో విద్యార్థినిలు ఇబ్బందులకు గురవుతున్నట్లు గుర్తించారు అలాగే ఆశ్రమ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న నాగమణి అదనంగా ప్రధానోపాధ్యాయురాలు వార్డెన్‌గా కూడా అదనపు బాధ్యతలు నిర్వహించడంతో ఇది సరైన పద్ధతి కాదని ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే వసతి గృహంలో సమస్యల పరిష్కారంతోపాటు అధికార బదిలీలు కూడా చేపట్టాలని డిడి తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అంతేకాకుండా నిరంతరం పర్యవేక్షించాల్సిన ఏ టి డబ్ల్యూ అధికారి బాధ్యతారాహిత్యం పై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం స్థానిక గురుకుల పాఠశాలలో పర్యటించారు అక్కడ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల పట్ల ఉపాధ్యాయుల బోధన విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మంచినీటి సరఫరాలో చిన్న చిన్న ఇబ్బందులకు విద్యార్థులు పడుతున్న అవస్థలను వెంటనే సరిచేసే విధంగా చర్యలు తీసుకునేలా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ కారణంగా చాలామంది కొత్తవారికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కానీ గతంలో నుండి రెగ్యులర్ ఉపాధ్యాయులు లేని సమయంలో పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగడానికి కృషిచేసిన కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు చాలావరకు అన్యాయం జరిగిందని వారికోసం తమ తరఫున ప్రభుత్వ పెద్దలతో చర్చించి న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. అనంతరం బాలుర ఆశ్రమ పాఠశాలలో నూతన భవనాలు నిర్మాణం కారణంగా వసతి సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్న చైర్మన్ బొజ్జి రెడ్డి నిర్మాణాలను ప్రతిగతను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏమైనా పరిష్కారం కాని సమస్యలుంటే తన దృష్టికి ఎల్లవేళలా తీసుకురావచ్చని ఉపాధ్యాయులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలు వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాల కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందని అయినప్పటికీ చిన్నచిన్న లోపాలు ఉన్నమాట వాస్తవమని వాటిని అధికారులతో చర్చించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని పేర్కొన్నారు విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రైవేటు పాఠశాల లకు దీటుగా అత్యుత్తమ మార్కులతో ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాలల్లో ఉపాధ్యాయులు చైర్మన్ బొజ్జి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సెక్రటరీ ఈరోజు స్వప్న కుమారి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జర్త వెంకటరమణారెడ్డి. మాజీ ఎంపీపీ అన్నం సత్తిబాబు ప్రధానఉపాధ్యాయులు ఆనందబాబు, సమర్థ కృష్ణ ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ తాసిల్దారుగా రామచంద్ర మూర్తి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం ఇంచార్జ్ తహశీల్దార్‌గా సోమవారం డిప్యూటీ తాసిల్దార్ ఆర్.డి.రామచంద్రమూర్తి పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పనిచేసిన తాసిల్దార్ రాజేశ్వరరావు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లిన విషయం విధితమే. బాధ్యతలు స్వీకరించిన రామచంద్రమూర్తిని ప్రజా ప్రతినిదులు ఆర్.ఐ. భాను, కార్యాలయ సిబ్బంది, గ్రామరెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు, రేషన్ షాపు డీలర్లు అభినందించారు.

# ఎమ్మెల్సీ అనంతబాబు ఆరోపణలు నిరాధారణమైనవి



-ఐదేళ్లలో మీరు చేసినది శూన్యం
-ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ అనంత బాబు ఆరోపణలు నిరాధారణమైనవని మీ వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో చేసినది శూన్యం అని ఏపీఐఐసీ డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. సోమవారం రాజవొమ్మంగి టిడిపి పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్సీ ఆరోపణలు ఖండిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించేందుకురాజవొమ్మంగి వచ్చిన ఎమ్మెల్సీఅనంతబాబు స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా ఉంటుందని ఎవరు ఏ కార్యక్రమం చేసుకున్నా నిరాటంకంగా చేసుకోవడానికి స్వేచ్ఛనిస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు మీరు చేసింది ఏమీ లేదని ఐదేళ్లలో మీరు చేసింది శూన్యమని ప్రజలకు తెలుసు అన్నారు.కూటమి ప్రభుత్వం ఉన్న సమయంలో జిల్లా పరిషత్ పాఠశాల బోర్డుకు మీ పార్టీ జెండాలు కట్టడం ఎంతవరకు సమంజసం అని ఇది అరాచకం కాదా అని ఎమ్మెల్సీ ని పెద్దిరాజు ప్రశ్నించారు. ఎమ్మెల్యే శిరీష భాస్కర్ మొదటి నెల జీతంతోనే ప్రభుత్వ హాస్పిటల్స్ కు ఇన్వర్టర్లుకొనిచ్చి గొప్ప మనసును చాటుకున్నారు. కరెంటు లేని సమయంలో పేషెంట్లను సెల్ లైట్లు ద్వారా వైద్యం చేయడం చూడలేక చలించు కు పోయి ఎమ్మెల్యే శిరీష భాస్కర్ తమ జీతాన్ని పేదల ప్రయోజనార్థం వినియోగించారన్నారు. అలానే బడుగు బలహీన నిరుపేదలు హాస్పటల్లో చనిపోతే ఆ మృతదేహాలను వారి ఇంటికి చేర్చడానికి తమ సొంతవాహనాన్ని అంబులెన్స్ గా రూపుమాపి పేదల సేవకు అంకితమయ్యారన్నారు. మారేడుమిల్లిలో మీ ఎనుక తిరిగిన వారికే సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎమ్మెల్యే శిరీష భాస్కర్ సహాయం అందించడం జరిగిందని పెద్దిరాజు అన్నారు. ఈరోజుకూటమి ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూడలేక అసత్యపు ఆరోపణలు చేయడం తగదని అవి మేము ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ మాటలు వెనక్కి తీసుకోవాలని పెద్దిరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముప్పన కేశవ్, గణజాల తాతారావ్,వాసంశెట్టి గంగాధర్, జట్టి మధు శేఖర్, సూరిశెట్టి సురేష్ తదితరులు వున్నారు.

# కోడిపందాలపై దాడులు

-ఆరుగురు వ్యక్తులు అరెస్టు
-ఎస్ఐ శివకుమార్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని లబ్బర్తి గ్రామంలో కోడిపందాలపై దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై శివకుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, రంపచోడవరం డిఎస్పి జివిఎస్ ప్రశాంత్ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి సీఐ గౌరీ శంకర్ పర్యవేక్షణలో ఆదివారం సాయంత్రం ఎస్ఐ శివకుమార్ తన సిబ్బందితో లబ్బర్తి గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్న 6గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ 4,100 నగదు, 2 కోడిపుంజులు, 2 కోడి కత్తులను సీజ్ చేసి, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో చిత్తులాట, పేకాట, కోడిపందాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని ఎస్ఐ శివకుమార్ హెచ్చరించారు.

## ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పట్ల పోరాడాలి

- ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్
-రాజవొమ్మంగిలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు
-పేదలకు దుస్తులు పంపిణీ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పట్ల పోరాడాలని ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి గాంధీ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల నిర్వహణకు ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పేద వృద్ధులకు రగ్గులు, షేటర్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పట్ల పోరాడాలన్నారు. వైసిపి కార్యకర్తలకు నాయకులకు మేమున్నామంటూ ధైర్యం ఇచ్చారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, కొంగర మురళీకృష్ణ, సిహెచ్ చంద్రరాణి, జూర్రా రాజేశ్వరి, దాట్ల వెంకటేశ్వరరాజు, కుశరాజు,సిహెచ్ శివ, చంద్రుడు,సిహెచ్ వెంకటరమణ, బొడ్డు వెంకటరమణ, కామేష్, కనిగిరి దుర్గాప్రసాద్, వీరబాబు, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై సిబ్బందికి అవగాహన

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని కిండ్ర కాలనీ గ్రామంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయంపై వైరామవరం, గంగవరం మండలంలో ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న సిబ్బందికి వివిధ రకాల పంటలపై అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన గంపా నాగరాజు ప్రకృతి వ్యవసాయ విధానములో చేస్తున్న సమికృత వ్యవసాయ విధానంలో చేస్తున్న ఫీల్డ్‌కి సిబ్బందిని తీసుకోని వెళ్లి వ్యవసాయ విధానాన్ని వివరించారు. 1)ఏటిఎం మోడల్‌ని2) ఏ గ్రేడ్ మోడల్ అరటి, జీడిమామిడి లో ( 10 –15 రకాల కూరగాయలు మిశ్రమా పద్ధతిలో పండించటం ) 3) చేపల పెంపకం, డ్రాగెన్ ఫ్రూట్ లో అంతరంపంటలు అవకాడో, కరపెండ్లాం, పామ్ ఆయిల్, సీతఫలం, సపోటా, దానిమ్మ, బత్తాయి, జామ, నిమ్మ, మునగ, కివి, హనుమంఫలం, లక్ష్మన్ ఫలం, ఉసిరి, పపరపనస, పెద్ద పెండలం, వెదురు, ఎర్ర చందనం టేకు,వేప, చింత, కొబ్బరి, గుమ్మడి, బీర, ఆనప, అల్లం, చేమ, పసుపు మొదలగు పంటలు చూడటం జరిగింది. సిబ్బంది ఈ ఫీల్డ్ లో ప్రకృతి వ్యవసాయ విధానంలో సార్వత్రిక సూత్రాలు పాటిస్తూ, పీహెచ్‌లో సాగు చేస్తున్న క్షేత్రంలో చూసి కొన్ని కొత్త పంటలు చూడటం జరిగింది. అనంతరం ఇంపుట్స్ బీజామృతం, ఘన జీవామృతం, ద్రవ జీమృతం, తయారీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్ సీ రీజినల్ మోడల్ మండల్ లీడ్ రమా ప్రభ, పిఈ.కొండా, ఎన్ఎఫ్ఏ గంగరాజు, డీటీటీ ఎస్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

# ఏలేశ్వరం డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగ ఇన్చార్జ్ కే సురేశ్ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటామని, శ్రీనివాస రామానుజన్ (1887-1920) ఒక గొప్ప భారతీయ గణిత మేధావని, వీరు సంఖ్యా సిద్ధాంతం, అనంత శ్రేణులు, గణిత విశ్లేషణ వంటి రంగాలలో అద్భుతమైన కృషి చేశారన్నారు. ప్రపంచవ్యాప్తంగా గణిత శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరచారని , 32 సంవత్సరాల చిన్న వయస్సులోనే మరణించారని, కాగా 1729వంటిసంఖ్యల ద్వారా చిరస్మరణీయులయ్యారని కొనియాడరు. గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని గణిత శాస్త్రం లేకుండా ప్రపంచం ఏ రంగాలలోను ముందంజ వేయలేదని దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుందన్నా రు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనలకు గణితమే ప్రాతినిధ్యం వహిస్తున్నదని . గణితం కృత్రిమ మేధ ( ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్, సైబర్ భద్రత, క్రిప్టోగ్రఫీ వంటి వివిధ రంగాలలో కొత్త పరిశోధనలకు, సమస్యల పరిస్కారానికి గణితమే ప్రధానమన్నారు. ప్రపంచములో గణితం నిరంతరం మారుతున్న రంగాలలో వ్యాపారాలు, ప్రభుత్వాలు తమ నిర్ణయాలు తీసుకోవడానికి గణిత నైపుణ్యంపై ఆధారపడతాయన్నారు. భూమి వాతావరణం, గ్లోబల్ వార్మింగ్ ప్రభావాన్ని బాగా అర్థం చేసుకోవడానికి పరిశోధకులను అనుమతించడం ద్వారా గణితశాస్త్రం వాతావరణ మార్పుల అధ్యయనానికి గణనీయమైన సహకారం అందించిందన్నారు. అంటు వ్యాధులు, వాటి మూలాలు, వాటి వ్యాప్తి, నియంత్రణకు సంబంధించి భూమిలోని సహజ వ్యవస్థల డైనమిక్స్ను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని.

గణితం ప్రతి అంశం లేదా ప్రతిరోజూ మన జీవితాలను ప్రభావితం చేస్తుందని ప్రజలు పనిచేసే రంగంలో, అది వైద్యం, వాతావరణ శాస్త్రం లేదా క్రిప్టోగ్రఫీ మొదలైన వాటిలో గణితం ముఖ్య భూమిక పోషిస్తుందని తెలియజేశారు. విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా క్విజ్ నిర్వహించి గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించారు. కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వి రామ రావు ఎస్కే మదీనా డా. వప్రసాద్. వీరభద్ర రావు, శ్రీ లక్ష్మిడా. కె బంగార్రాజు,మేరి రొసిలిన పుష్పా, సతీశ్,రాజేశ్ మరియు అధ్యాపకేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి గణితంలో ఒక రామానుజం కావాలి



– ఏంయిఓ పుల్లయ్య, హెచ్ఎం సాయి రామకృష్ణ

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గణితం లేని సమాజాన్ని ఊహించలేమని, గణిత ప్రాముఖ్యత గుర్తెరిగి ప్రతి ఒక్కరు లెక్కల్లో ప్రావీణ్యత సంపాదించి ఆశించిన రంగంలో ఉన్నతి స్థితిని పొందాలని, సామర్లకోట ఏంయిఓ పి.పుల్లయ్య, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామ కృష్ణ లు పేర్కొన్నారు. స్థానిక పి ఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం లో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయిరామ కృష్ణ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం ను ఘనంగా సోమవారం నిర్వహించారు. రామానుజన్ 138 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎం యి ఓ పి. పుల్లయ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్ ఎం సి చైర్మన్ అక్కిన చక్రధర్ లు పాల్గొన్నారు. తొలుత శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల గణిత ప్రాజెక్టు లు ఎంతగానో అలరించాయి . శకుంతలదేవి వేషధారణ,మ్యాజిక్ స్క్వేర్ డాన్స్ ,క్విజ్ పోటీలు ,వ్యాస ,వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు మెడల్స్ ను ప్రశంస పత్రాలు ను అందచేశారు. కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ అక్కిన చక్రధర్,మ్యాథ్స్ టీచర్లు బి ఆర్ ఎస్ శివకుమార్ ,టి ఎస్ పద్మావతి, పి నిర్మల,సయ్యదున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో ఘనంగా పి.వి.రావు 20వ వర్ధంతి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా వెంకట్రావు ఆధ్వర్యంలో స్వర్గీయ పివి రావు వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షులు గుబ్బల రాజు పాల్గొని మాట్లాడుతూ మాదిగల ఓట్ల కోసం ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, కేంద్రంలోని బి.జె.పి. కూటమి ఎస్సీ వర్గీకరణను జి.ఓ. ద్వారా చట్టాన్ని తీసుకువచ్చి రాజ్యాంగాన్ని అతిక్రమించారని, మాల మహానాడు వ్యవస్థాపకులు పి.వి. రావు రాష్ట్రంలో మహోన్నత ఉద్యమాన్ని నడిపించి రాజ్యాంగ విరుద్ధమైన ఎస్.సి.వర్గీకరణ చట్టం చెల్లదని పోరాడారని తెలిపారు. ఎస్.సి. వర్గీకరణ అంశాన్ని తీసుకువచ్చి రిజర్వేషన్లను తొలగించడానికి బి.జె.పి. ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అమలుపరుస్తూ సహకరిస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలుపరుస్తున్న ఎస్.సి. రిజర్వేషన్ల వర్గీకరణను రద్దుచేయాలని, ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో శాస్త్రీయ దృక్పథం లేకుండా ఎస్సీ రిజర్వేషన్లను అమలుపరచరాదని, క్రిమిలేయర్ అనుమతించరాదన్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, హిందూ, క్రైస్తవ, బౌద్ధ మతస్తులైన దళితులకు ప్రభుత్వం వెంటనే స్మశానవాటికకు భూములను కేటాయించాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించరాదని, ఎస్సీ, బి.సి., పేద విద్యార్థులకు వైద్య విద్యను లేకుండా సరికాదన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సామాన్యులకు సముచిత స్థానం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో సామాన్య కార్యకర్తలకు సముచిత గౌరవం దక్కుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు మూదీ నారాయణస్వామి అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకారులతో మాట్లాడుతూ మంగళగిరి తెలుగుదేశం పార్టీ శిక్షణ తరగతుల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే పరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాలతో ఈ శిక్షణా తరగతులలో పాల్గొనడం జరిగిందన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తానని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని కూటమి ప్రభుత్వంలో సామాన్యులకు కూడా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతులలో నారాయణస్వామి, పార్టీ పట్టణ సెక్రెటరీ బుగత శ్రీను తదితరులు పాల్గొని శిక్షణ పొందారు.

## వృద్ధాశ్రమంలో నిత్యవసర వస్తువులు పంపిణీ



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి గ్రామంలోని శ్రీ రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధ ఆశ్రమంలో వృద్ధుల అవసరమైన నిత్యవసర సరుకులైన ఇడ్లీ రవ్వ, పంచదార, కందిపప్పు తదితర వాటిని అనపర్తికి చెందిన చింతా వీర రాఘవరెడ్డి అందజేశారు. తన భార్య నూకరత్నం నాలుగవ వర్ధంతి పురస్కరించుకొని రైజింగ్ హ్యాండ్స ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వీర రాఘవరెడ్డి మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో వృద్ధులకు సేవ చేయడం, సహాయ సహకారాలు అందించడం నాకు సంతోషాన్నిస్తుందని, నా భార్య చతుర్థ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించానని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి ఆదిరెడ్డి, చావలి శ్రీనివాస్, తాడి చంద్రశేఖర్ రెడ్డి (చందు)తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ స్టార్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం స్థానిక ఇందిరానగర్లో గల లిటిల్ స్టార్స్ రూరల్ డవలెప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో... వృధ్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ టి.కామేశ్వరరావు ( కరుణ్ రాజు ) మాట్లాడుతూ... లిటిల్ స్టార్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో... గత కొద్ది సంవత్సరాలుగా వృధ్ధులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వృధ్ధులకు రగ్గులు పంపిణీ చేశామని, ఈ రగ్గులు భీమ్ నగరంలో నివాసం ఉంటున్న రాజు ఫ్యామిలీ స్పాన్సర్ చేశారని,ఇంకా అనేక ప్రాంతాల్లో ఉన్న వృధ్ధులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేయాలని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాకరించిగలరని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పాస్టర్. సి.హెచ్. ప్రసాద్ సామ్యేల్, లిటిల్ స్టార్స్ రూరల్ డవలప్మెంట్ ట్రస్ట్ ట్రెజరర్ టి.షాలేమ్ రాజు, ట్రస్ట్ డైరెక్టర్, టి.బ్యూలా గ్రేస్ ,సి.హెచ్ అన్నమణి, సి.హెచ్.గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.